తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్

ఆదివారం

21 సెప్టెంబర్ 2025

Follow :




# 11ఏళ్ల బాలిక ప్రాణం ఖరీదు 4 లక్షలు

## ఖాకీల సాక్షిగా.. డీల్....?

- వార్త రాయకుండా ఉండేందుకు విలేకరులకు 22 వేల రూపాయలు నజరానా..
- వనస్థలిపురం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాకం
- ఇంకెక్కడి చట్టం.. న్యాయం.. ఎక్కడ?
- వ్యవస్థలన్నీ నిర్వీర్యం..




**హయత్ నగర్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :**
వనస్థలిపురం లోని తన్వి హాస్పిటల్ లో ధనార్జన కోసం.. డాక్టర్లు ప్రాణాలు తీస్తూనే ఉంటారు.. కాసులు వెదజల్లుతూనే ఉంటారు.. కానీ చర్యలు ఉండవు. అభం శుభం తెలియని ఒక పసిపాప నిండు ప్రాణాలు కోల్పోయింది. 11 ఏళ్ల చిరు ప్రాయంలో ధనార్జన కోసం ఏర్పాటు చేసిన హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి బలైయింది. చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థలు కుప్పకూలడంతో పేదల ఆరోగ్య పరిస్థితి అగమ్య గోచరంగా నే కనిపిస్తుంది. ఆ చిన్నారి ప్రాణానికి పోలీసుల సాక్షిగా ₹ 4 లక్షలకు వెల కట్టి హాస్పటల్ యాజమాన్యం చేతులు దులుపుకుంది. ఓ నిండు ప్రాణం బలితీసుకున్న వైద్యుల నిర్లక్ష్యం నేరం కాదా..! ప్రాణానికి వెలకట్టి రాజీ చేసే మనుషులను ఏమనాలి..? డాక్టర్స్ ఇలా ప్రాణాలు తీస్తూనే,ఎటువంటి అనుమతులు లేకుండా డబ్బే పరమావధిగా హాస్పిటల్ లు కొనసాగించినంత కాలం ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉంటాయి. ధనార్జనే ధ్యేయంగా హాస్పటల్స్ ఏర్పాటు చేసి, నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. వీరికి రక్షణగా చట్టం ముసుగులో కొంత మంది సహకరిస్తూనే ఉన్నారు.వాటిపై ఎటువంటి విచారణ ఉండదు,రాజీ పేరుతో డబ్బులు వెదజల్లి... మళ్లీ తమ నైజం ప్రదర్శిస్తూనే ఉంటారు.

**వైద్య ఆరోగ్య శాఖ నుంచి అధికారులు రాలే**

ఓ ప్రాణం పోయినా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వనస్థలిపురం తన్వి హాస్పిటల్వైపు కన్నెత్తి చూడలేదు.వారికి ప్రతి నెలా మామూళ్ల రూపంలో వచ్చే లంచాలే ప్రధాన కారణం.వనస్థలిపురం సుష్మా థియేటర్ రోడ్ హుడా సాయి నగర్ లో ఉన్న తన్వి హాస్పిటల్ దారుణాలు వర్ణనాతీతం. అడ్మినిస్ట్రేషన్ వర్కర్ గా పనిచేస్తున్న రాము అనే వ్యక్తి అంతా తానై వ్యవహరిస్తు,హాస్పిటల్ లో గర్భస్థ పరీక్షలు కూడా చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా గర్భస్రావం చేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయ్.ఇంత దారుణం జరిగి ఓ పసి పాప ప్రాణం తీసిన తన్వి హాస్పిటల్ పై చర్యలు తీసుకుంటారో, ఆ దిశగా ప్రభుత్వం అధికారులు ఆలోచన చేస్తారా, లేదా మరిన్ని ప్రాణాలు పోయే వరకు ఇదే ధోరణి అవలంబిస్తారా చూద్దాం. కొస మెరుపు ఈ దారుణాన్ని పత్రికలలో ప్రచురించకుండా ఉండేందుకు 15 మంది విలేకరులకు ఆసుపత్రి యజమాన్యం 22 వేల రూపాయల నజరానాను యూపీఐ పేమెంట్ చేసిందని ఆరోపణ.




# 1ఎం1బి కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ మద్దతు

### యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తూ ఉపాధి మార్గాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :**
జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా యువత సాధికారతకు నడుం బిగించాయి. క్వియర్ బంధు అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన లాభాపేక్షలేని సంస్థ వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ ( 1ఎం1బి) అణగారిన వర్గాల సాధికారత, యువత నాయకత్వాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన శిక్షణ కార్యక్రమాలకు మద్దతు నిస్తున్నాయి. ఇందులో భాగంగా 20 మంది ఉద్యోగార్థులకు డిజిటల్ లిటరసీ, ప్రొఫెషనల్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. వారిలో 6 మందికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించారు. తదుపరి దశలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా “1.5 మ్యాటర్స్” అనే ప్రచారం గురించి చర్చ జరిగింది. వాతావరణ పరిరక్షణ, సస్టైనబిలిటీపై యువతలో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ప్రచారం సాగుతోంది. సమానత్వంతో కూడిన తెలంగాణ అనే సీఎం అనే నినాదానికి అనుగుణంగా ఈ కార్యక్రమాలు ఉన్నాయి. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్-ఎన్యుఎచ్ఎం) ఎస్. పంకజా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రమాదేవి లంక తదితర అధికారులు శుక్రవారం ఉద్యోగార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## యువతీ, యువకులలో అధికంగా జుట్టు, చర్మ సమస్యలు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

కొంపల్లిలో అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ వార్షికోత్సవం

8

## వికారాబాద్ వైద్య కళాశాలలో

# ఉద్యోగ అవకాశాలు

### కళాశాల అదనపు డీఎంఇ ప్రిన్సిపల్ డాక్టర్ దీన దయాల్ బంగ్

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :**



ప్రభుత్వ వైద్య కళాశాల, వికారాబాద్ నందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో (02) ప్రొఫెసర్లు, (17) అసోసియేట్ ప్రొఫెసర్లు (30) అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవల్సిందిగా కళాశాల అదనపు డి.ఎమ్.ఇ ప్రిన్సిపాల్ డాక్టర్ దీన్ దయాళ్ బంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వ తేదీన ఉదయ 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగ సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ నకలు కాపీలతో హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. పైన తెలిపిన పోస్టులకు సంబంధించి https:// gmcvikarabad.ac.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాల, వికారాబాద్ నందు సీనియర్ రెసిడెంట్లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల అదనపు డి.ఎమ్.ఇ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దీన్ దయాళ్ బంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 వ తేదీన ఉదయ%శీ% 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగ సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ నకలు కాపీలతో హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. వివిధ విభాగాలలో (28) సీనియర్ రెసిడెంట్ల పోస్టులకు సంబhttps://gmcvikarabad.ac.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. పైన తెలిపిన ఉద్యోగాలకు గౌరవ వేతనం కింద చెల్లించబడుతుందని ఆ ప్రకటన లో తెలిపారు.

# బతుకమ్మ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం

### ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి




**కొడంగల్ ,సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో బతుకమ్మ పండుగను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, కళాశాల సాంస్కృతిక విభాగం మరియు ఎన్. ఎస్. ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల బతుకు పండుగ మరియు ఆత్మ గౌరవం అని పేర్కొన్నారు.బతుకమ్మ పూల పండగ తెలంగాణ సంస్కృతిని, స్త్రీశక్తిని, ప్రకృతి పట్ల మన భక్తిని ప్రతిబింబిస్తుందని, ఇది ప్రకృతితో సమైక్యతకు, తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు.బతుకమ్మ పండుగకు ఉపయోగించే తీరొక్క పూలు తెలంగాణలో గల పుష్ప వైవిధ్యాన్ని తెలియజేస్తాయని,గునుగు, గుమ్మడి, బంతి, చేమంతి, తంగేడు వంటి పూలు తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని, ఇటువంటి పండుగలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సాంస్కృతిక చైతన్యాన్ని, పర్యావరణం పట్ల అవగాహనను సామాజిక ఐక్యతను పెంపొదిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వలయ నృత్యాలు మరియు బతుకమ్మ పాటలతో భక్తితో పూజించారు.అనంతరం కళాశాల ఆవరణలో గల కొలనులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ తయారీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై తెలంగాణ సంస్కృతిని ఇనుమడింప జేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ యం. హరిప్రియ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ కె. అన్నపూర్ణ, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఇ. సోమ్లా, ఆర్. శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**ఓయూ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద యన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ, జోగులాంబ గద్వాల్ మాజీ జెడ్ పి చైర్ పర్సన్ సుజాత, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఓయూ విద్యార్థినులకు, రాష్ట్ర మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చావు పిలుస్తోందంటూ భర్త సూసైడ్



**ఉప్పల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** రామాంతపూర్‌లో జరిగిన హృదయవి దారక ఘటన అందరి మనసుల్ని కుంగదీసింది. "నన్ను చావు పిలుస్తోంది" అంటూ భర్త బీబీనగర్ చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దుర్ఘటన ఆకస్మికంగా జరిగింది. పోలీసులు ఆయన శవాన్ని గాలింపు చేస్తుం డగా, భర్త లేకుండా తాను జీవించలేనని చెప్పుకుంటూ అదే చెరువులోకి దూకి భార్య సంధ్యా రాణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే స్థానికులు, పోలీసుల సహాయంతో ఆమెను కాపాడారు. ఈ దృశ్యం చూసి కొడుకు "అమ్మా.. నువ్వు చనిపోవద్దు" అంటూ ఏడవడం అక్కడున్నవారందరి కళ్లలో కన్నీళ్లు తెప్పించింది.

## ఎంపీ అరుణమ్మను కలిసిన భూ నిర్వాసితులు



**కేశంపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మను కలిశారు. తమ గ్రామ శివారు పంట పొలాల మీదుగా ప్రభుత్వం రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకోవడంతో చిన్న సన్న కారు రైతులమైన తాము వ్యవసాయ భూములను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాత అలైన్మెంట్ మార్చడం తోనే తమ భూములను కోల్పోతున్నామని అన్నారు. తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. స్పందించిన ఎంపీ అరుణ భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటానని, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్టు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి , బిజెపి నాయకులు పసుల నరసింహ యాదవ్, రైతులు గుత్తి రంగయ్య , పోగుల భీమయ్య, నరసింహారెడ్డి , వెంకట్ రెడ్డి , గుత్తి జంగయ్య, కల్వకోలు తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ శ్రీ గాయత్రి స్కూల్ , సర్ మౌంట్ స్కూల్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం.ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం మరియు కాలనీ మహిళలు ,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- కసిరెడ్డి వెంకట్ రెడ్డి




**హయత్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దసరా సెలవుల కారణంగా ముందస్తుగా సెప్టెంబర్ 24 తేదీన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రొఫెసర్, కవి, రచయిత కసిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు చదువుతోపాటు సేవా భావాన్ని కూడా పెంచుకోవాలని వారు సూచించారు. మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న కేంద్ర ప్రభుత్వం క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని వారు తెలిపారు. దీని యొక్క ప్రధాన ఆశయం, విద్యార్థి దశలోనే యువతకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమాజంతో కలిసి పనిచేయడం, సమాజం పట్ల బాధ్యత, సమాజ సేవ, వంటి అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్ఎస్ ఆశయమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల సేవా దృక్పథాన్ని కలిగి ఉండి, అవకాశం వచ్చినప్పుడల్ల సమాజ సేవ చేయాలని, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిర, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ.యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్. శారదా దేవి, ఎన్ సి సి ఆఫీసర్ ధనరాజ్, అధ్యాపకులు ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ అపర్ణ చతుర్వేది, డి రమాదేవి, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ పులి రమాదేవి, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్. విజయలక్ష్మి, డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, డాక్టర్. వి.నాగరాజ్, డాక్టర్ డి. మాక్ల నాయక్ అవేస్ మొహియుద్దీన్, శశిధర్, బాల నరసింహ, యాదయ్య, విద్యాసాగర్, మహబూబ్, యాదగిరి, నరసింహ, ఫిజికల్ డైరెక్టర్ అనిత, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, వాలంటీర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ

- ఘనంగా బతుకమ్మ సంబరాలు
- కొకాట్ ప్రాథమిక పాఠశాలలో ఆడి పాడిన ఉపాధ్యాయులు విద్యార్థులు
- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ



**తాండూరు, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ పండగ అని కోకట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ అన్నారు. శనివారం యాలాల మండలం కోకాట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. 21 నుండి ప్రభుత్వ దసరా సెలవుల సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు బతుకమ్మలను తయారుచేసి తీరొక పువ్వులతో అలంకరించి బతుకమ్మలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ ,తోటి ఉపాధ్యాయులు విద్యార్థినులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో ఆడి పాడి బతుకమ్మ సంబరాలను ఘనంగా సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ మాట్లాడుతూ బతుకమ్మ సంబరాల తోపాటు వచ్చే నవరాత్రి ఉత్సవాలను హిందూ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అనంతరం బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కోకట్ నదిలో బతుకమ్మలను పూజలు చేసి నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జి సరళ,పి. సావిత్రమ్మ, ఆర్ శేఖర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్లు వెంటనే పెంచాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను

**కేశంపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారులు అందరికీ పెన్షన్లను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు పెన్షన్లు పెంచాలని , కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పెన్షన్లు అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సిల్వేరు చిన్న మల్లయ్య, నవీన్ కుమార్, స్వామి, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరానికి ఎంపీ ఈటెల



**శామీర్ పేట్ (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ శామీర్ పేట్ మండల్ ఆధ్వర్యంలో శనివారంరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా శామీర్పేట మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యువర్చ నాయకులు శరత్ కుమార్, కొరివి కృష్ణ ముదిరాజ్ నాయకత్వంలో అలియాబాద్ గ్రామం లో ఎన్ పి ఆర్ ఫంక్షన్ హాలులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వచ్చి అభినందించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పటోళ్ల విక్రంరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,మేడ్చల్ మాజీ జిల్లా అధ్య క్షులు అమరం మోహన్ రెడ్డి,తిరుమల రెడ్డి, జిల్లా నాయకురాలు హైమా వతిరెడ్డి, మాజీ సర్పంచ్ బిర్కూరి వెంకటేష్,మామిళ్ల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆల ఇందిరా రాజిరెడ్డి,మల్యాల మహేష్, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు కైరా యాదగిరి, మండల ఉపాధ్యక్షులు నీరుడి అశోక్ కుమార్, గౌరారం రమేష్, జనరల్ సెక్రెటరీ రాయి శ్రీకాంత్ రెడ్డి, హరిశంకర్ సేటు కార్యదర్శి పాక ప్రసాద్ రెడ్డి, కీసర నర్సింగరావు,అనిల్ కుమార్ రెడ్డి, సాయి, నాగరాజు,తాడెం కుమార్, మధు సూదన్ రెడ్డి,సామల నరసింహ, పల్లె కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు.

### జోవియల్ పాఠశాలలో
## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**యాచారం, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని జోవియల్ స్కూల్ బతుకమ్మ సంబరాలు శనివారం నిర్వహించారు. జోవియల్ స్కూల్ లో విద్యార్థి విద్యార్థినిలతో బతుకమ్మ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రేఖ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. బతుకమ్మ సంబరాలు మన పూర్వ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా భావించి కొలుస్తున్నమని పేర్కొన్నారు.మన దేశంలో ప్రకృతిని దైవంగా పూజించి ఆరాధిస్తామని ప్రేమ అనురాగాలు ఆత్మీయతతో ప్రజలంతా ఉంటారని సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్
### చెక్కులను అందజేసిన హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ ప్టెంబర్ 20 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు బస్తీలకు చెందిన పేద కుటుంబాల వారు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం రీలీఫ్ ఫండ్) ని మంజూరు చేయించి శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 132 డివిజన్ జీడిమెట్ల వాసులు మూడునూరి పుష్పవల్లి రూ . 60,000/-, చిలుకూరి యాదగిరి రూ . 60,000/-, నాగిళ్ల దివ్య రూ . 60,000/-, ప్రగతి నగర్ వాసులు జెర్మయ్య రామానంతుల రూ . 60, 000/-, షేక్ హుస్సేన్ రూ . 60,000/-, తుమ్మల వెంగల్ రావ్ రూ . 60,000/- , ఎ . రామ కృష్ణ రావు రూ . 60,000/-, 126 డివిజన్ జగద్గిరిగుట్ట రూ . 20,000/-, ఎ .సరస్వతి రూ . 60,000/- సిఎం ఆర్ ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హనుమంతు రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో 18 వ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, గణేష్, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ కాంగ్రెస్ నాయ కులు శ్రీధర్ రెడ్డి ఇంచార్జ్ ఎంఈఓ చంద్రశేఖర్ తో కలిసి యూనిఫామ్ లను అంద జేశాడు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో చదువు తున్న విద్యార్థులకు దాతలు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని అన్నారు. దాత శ్రీధర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుచరిత, ఉపాధ్యాయులు రాధ, షాహిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, జంగయ్య , రాజు పాల్గొన్నారు.

### బోడుప్పల్ నారాయణ స్కూల్‌లో
# ఘనంగా బతుకమ్మ, దసరా సంబరాలు

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రత్యేక ప్రదర్శనలు
- ముఖ్య అతిథులుగా హాజరైన జియం గోపాల్ రెడ్డి, ఏజీయం బాలపరమేశ్వర్ రావులు

**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో బతుమ్మ , దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా జియం గోపాల్ రెడ్డి, ఏజీయం బాలపరమేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు హాజరై ఈ పండుగ సంబరాలని ప్రారంభించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, విద్యార్థినీలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. బతుకమ్మ సంబరాల తర్వాత విద్యార్థులు వేసిన నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దసరా పండుగ, దుర్గమాత విశిష్టతను తెలిపే రామలీల నాటక ప్రదర్శన మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలనే స్పురణను కలిగించాయని జియం గోపాల్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. బాల్యం నుంచే పిల్లలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం వల్ల వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని ముఖ్య అతిథులు అన్నారు. బతుకమ్మ సంబరాల్లో



భాగంగా విద్యార్థుల కోలాట ప్రదర్శనను తల్లిదండ్రులు ఆసక్తిగా ఆలకించారు. పండగల సందర్భంగా స్కూల్ యాజమాన్యం, సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిన్సిపాల్, వైస్ పిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**మల్కాజిగిరి, సెప్టెంబర్20 (జనంసాక్షి):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత , సాంస్కృతిక విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయ బద్దంగా వైభవంగా నిర్వహించబడ్డాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక, పూలను పూజించే ఈ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యత, ఆత్మీయత, ఆనందానికి సంకేతం. ఇలాంటి వేడుకలు విద్యార్థులకు సాంస్కృతిక విలువలను నేర్పుతాయని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థినులకు బతుకమ్మ పోటీలు నిర్వహించగా, వారు అత్యంత సృజనాత్మకంగా పూలతో బతుకమ్మలను అలంకరించి తమ ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థినిలు కళాశాల సిబ్బంది పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ వేడుకలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొని బతుకమ్మ పండుగను సాంప్రదాయానికి తగ్గట్టుగా ఘనంగా జరిపారు.

### శ్రీ చైతన్య స్కూల్‌లో
## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు

**బోడుప్పల్ (జనంసాక్షి):** శ్రీ చైతన్య స్కూల్ లలో బతుకమ్మ పండుగను విద్యార్దులు ఘనంగా నిర్వహించారు.శనివారం ఉప్పల్ డిపో,బోడుప్పల్ స్కూల్ లలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి పాటలు పాటలతో నృత్యాలు చేస్తూ పూల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సమ శోభా రాణి, డైరెక్టర్ సమ సాయి అభిషేక్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాల ప్రతీక అని,ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత,ఆనందం, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను సాంప్రదాయాలను కాపాడుకోవడం యొక్క అవసరాన్ని తెలియజేశారు.



## ప్రమాదకారణంగా మారిన కల్వర్టు



**కోట్ పల్లి సెప్టెంబర్ 20(జనంసాక్షి):** కోట్ పల్లి మండల పరిధిలోని అన్నసాగర్ శివారులో మైసమ్మ టెంపుల్ సమీపంలోని ఈర్లపల్లి వాడుక కల్వర్టు ప్రమాదకరంగా మారింది.కోట్ పల్లి నుండి తాండూరు వెళ్ళే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## బుగ్గ ఆలయ పరిసరాల్లో బిజెపి స్వచ్ఛ భారత్

- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 20, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు, భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని సేవా పక్షం సేవా కార్యక్రమాల్లో భాగంగా పార్టీ పిలుపు మేరకు వికారాబాద్ సమీపంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి గుడి పరిసరాలను శుభ్రపరిచారు, ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవి, ఉపాధ్యక్షులు గదిగె శివరాజ్, కార్యదర్శి రఘుపతి, ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా కన్వీనర్ మోహన్ రెడ్డి, కోశాధికారి హనుమంత్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ధన్నారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పట్లోళ్ల విజయ్ కుమార్, బూత్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**హయత్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు పి ఇందిరా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# తుంకుంట ఉన్నత పాఠశాలలో
## బతుకమ్మ సంబరాలు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూముకుంటలో ఘనంగా బతుకమ్మ వేడుకలు శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూముకుంటలో విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి విద్యార్థులు, పాఠశాల టీచర్లు కలిసి బతకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ పూల పండగ అయినా బతుకమ్మ గురించి తెలియపరచి, గౌరమ్మని పూజించి ,కోలాటాలతో సందడిగా బతుకమ్మ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , ఉపాధ్యాయులు అన్నపూర్ణ, నాగ శారద ,తిరుమలేష్, సత్తిరెడ్డి ,వనజ, శ్రీనివాస్ రెడ్డి రజిని, వరలక్ష్మి, పద్మ, శ్రీదేవి, మహేష్, భాగ్యరేఖ, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు.


# బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు
## డిపో మేనేజర్ హామీ



**అబ్దుల్లపూర్ మెట్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** అబ్దుల్లపూర్ మెట్ బిసి కాలనీ, ఎస్సీ కాలనీల్లో బస్సు సౌకర్యం పునరుద్ధరించేందుకు సిపిఎం పోరాటం ఫలించింది.కరోనా కారణంగా నిలిపివేయబడిన బస్సు సర్వీసులు తిరిగి ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తూ సిపిఎం తరపున ఉద్యమం చేపట్టగా, దీనిపై డిపో మేనేజర్ స్పందించి స్వయంగా రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం అబ్దుల్లపూర్ మెట్ శాఖ కార్యదర్శి గుండె శివకుమార్ మాట్లాడుతూ, "కాలనీ వాసులు మెయిన్ రోడ్డుకు వెళ్లి బస్సు ఎక్కడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా కాలనీలోనే బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ గారిని కోరాం. ఆయన సానుకూలంగా స్పందించి మూడు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్, శివలింగం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**మోమిన్ పేట సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మోమిన్ పేట తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను శనివారం నిర్వహించారు. మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలలలో మండలంలోని తదితర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో నీటి కుండలో బతుకమ్మలను విడిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి. ప్రధానోపాధ్యాయులు శంకర్. ఉపాధ్యాయులు సుధాకర్.ప్రభాకర్. రాఘవేందర్. సురేష్. అనసూజ. భారతమ్మ. పంచాయతీ కార్మికులు నరసింహులు. సాంసంగ్. రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో
# విద్యార్థులకు మానవతా విలువల అవగాహన సదస్సు

- సమాజం గర్వించదగ్గ స్థాయిలో తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి గొప్పగా భావించాలి
- మాజి సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ



**చేవెళ్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** సమాజం గర్వించదగ్గ స్థాయిలో తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి గొప్పగా భావించేటట్టు దేశానికి విలువైన ఆస్తిగా తమను తాము మలుచుకోవాలని మాజి సిబిఐ జాయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం నాడు చేవెళ్లలోని కేజిఆర్ గార్డెన్ లో సత్యసాయి సేవా సంస్థలు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో చేవెళ్ల శ్రీ సత్యసాయి సేవా సంస్థ మానవతా విలువలపై కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా జేడి లక్ష్మినారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులందరూ తమకోసం కాకుండా దేశం కోసం ధర్మం కోసం తన కన్న తల్లిదండ్రుల కోసం సమాజంలో ఉన్నతమైన విలువలను పెంపొందించడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ దేశం మనకేమిచ్చిందని గాక మనమే దేశానికి ఏమి ఇచ్చామని ఆలోచించాలని ఉద్బోధించారు. ప్రముఖ సైకాలజిస్ట్ మరియు మోటివేటర్ శ్రీ మల్లేష్ మాట్లాడుతూ...పాప బీతి సంగనీతి దైవప్రీతి ఈ మూడు విషయాలపై విద్యార్థులు శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. మనకు నిజమైన హీరోలు సినిమా వాళ్లు కాదని, మన దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులు అహర్నిశలు తమ కోసం పాటుపడుతున్న తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు నిజమైన హీరోలని ఆయన అన్నారు. దేశం కోసం ధర్మం కోసం జీవితాన్ని అర్పించడమే నిజమైన మానవతా విలువలకు చిహ్నామని ఆయన భావించారు. అనంతరం సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థులు ఆలోచించి అడుగు వేయాలని ఒక చిన్న తప్పు జరిగిన జీవితంలో సరిదిద్దుకోలేని పొరపాటు అవుతుందని నొక్కి చెప్పారు. ఆడుతూ పాడుతూ చదువుకుంటూ భవిష్యత్తులో దేశం కోసం నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ విభాగం ఎస్పీ కృష్ణ మూర్తి మాట్లాడుతూ ...విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా దూరంగా ఉంటూ తమను తాము ఉన్నతమైన వ్యక్తులుగా రూపొందాలని అన్నారు. చెడు సావాసం చేసి జీవితాన్ని బలి చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల స్కిల్ డెవలప్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కే కృష్ణకుమార్, శ్రీ సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ రేగళ్ల అనిల్ కుమార్, స్టేట్ విద్యా విభాగం కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు యాదగిరి రావు, గోపాల చారి, వివేకానంద కాలేజ్ ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి, సమతవెంకట్ రెడ్డి, చేవెళ్ల సత్యసాయి సేవా సంస్థల సభ్యులు, వివేకానంద కళాశాల, చైతన్య కళాశాల, ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ
## చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం నియోజవర్గానికి చెందిన పలువురు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి షాపూర్ నగర్ లోని కార్యాలయంలో కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకము నిరుపేదల పాట వరంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రజా పాలనలో పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ల ఆధ్వర్యంలో కార్పోరేట్ హాస్పిటలకు దీటుగా వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ పంచశీల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మూసాపేట్ పంచశీల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు స్వయంగా చేసిన బతుకమ్మలను ప్రశంసించారు. పిల్లల్లో తెలంగాణ సంస్కృ తి, సంప్రదాయాలపై అవగాహన పెరగడానికి ఇలాంటి వేడుకలు తోడ్పడ్తాయని అన్నారు. పాఠశాల అధినేత శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అనిత, టీచర్లు పాల్గొన్నారు.

# అల్వాల్ కానాజిగూడలో రక్తదాన శిబిరం



**అల్వాల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా అల్వాల్ కానాజిగూడలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం శిబిరాన్ని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. అల్వాల్ సర్కిల్‌లోని కానాజిగూడ పెట్రోల్ పంపు వద్ద వెంకటాపురం 135వ డివిజన్ భాజపా నాయకుల ఆధ్వర్యంలో రక్తదానం, ఉచిత కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు ఏర్పాటు చేశారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "మోదీ జన్మదినం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం భాజపా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి, మురళీ కృష్ణ, భానుప్రకాశ్, నిఖిల్, రవికిరణ్, వర్ధన్, ఆంజనేయులు, సుజాతతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెంకట్రావుపేటలో శనివారం అధికారులతో కలిసి పర్యటించిన ఆమె, స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. పెన్షన్లు రాకపోవడం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందకపోవడం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వంటి అంశాలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్న ఆమె , తన సొంత నిధులతో జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు వరుణ్ దేవ్, శేఖర్, కాలనీవాసులు బాల మల్లేష్, రామానుజన్, అముల్, ముత్తు లక్ష్మి, ఎంకే మారన్, పట్టాభి, నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంటుంది

- మియాపూర్ ఎస్హెచ్ఓ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** సమాజంలో భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ప్రకారం ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించవచ్చని, ఒకరి వలన మరొకరు ఇబ్బంది పడటం చట్టరీత్యా క్షమార్హం కాదని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ లోని పలు ప్రాంతాలలోని ఫుట్ పాత్ ఆక్రమణలను ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో శనివారం తొలగించడం జరిగింది. సినీ టౌన్ రోడ్డు నుండి జేపీ నగర్ రోడ్డు వరకు విస్తృతంగా రోడ్డు ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టి ఫుట్ పాత్ ఆక్రమణలను తీసివేయడం జరిగింది. ఈ క్రమంలో సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ ఫుట్ పాతులు, పేవ్ మెంట్లు పాదచారుల, ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే కొంతమంది చిరు వ్యాపారులు, ఆక్రమణదారులు నిబంధనలకు విరుద్ధంగా వాటిని ఆక్రమించుకొని అక్రమ వ్యాపారాన్ని కొనసాగించడంతోపాటు పాదచారుల పట్ల, ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకూడదని, తమ వంతు బాధ్యతగా చట్ట ప్రకారం అలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆక్రమణల తొలగింపుకు అడ్డుపడిన క్రమంలో వారిపై ఆయా సెక్షన్ల ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందని సిఐ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో సైతం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ ఫుడ్ పాతులను ఆక్రమించుకొని ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా తప్పకుండా తమ కార్యాచరణ ఉంటుందని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంటే ఉపేక్షించే ప్రసక్తే లేదని, ఇకపై ఫుట్ పాత్ ఆక్రమణదారులు దుశ్చర్యలకు పాల్పడకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నవీన్ఎస్సైలు నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదానం - మహాదానం

- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** దానాలలోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, అన్నార్తులకు సరైన టైంలో భోజనం అందించడం గొప్ప వరసిద్ధి అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 150వ వారానికి చేరుకున్న సందర్భంగా ఏలుగంటి మధుసూధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషికి శుద్బాధ ఉంటుందని, ఆకలిగా ఉన్నవారికి పట్టెడన్నం అందించడం మరో జన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న వితరణ కార్యక్రమం 150వ వారానికి చేరుకోవడం, ఈ కార్యక్రమానికి ఈటీవీ జబర్దస్త్ ఫేమ్ ఆటో రాంప్రసాద్ సైతం హాజరు కావడం జరిగింది. అన్న వితరణ కార్యక్రమంలో సుమారు 2 వేల మందికి హోప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, జబర్దస్త్ ఫేమ్ ఆటో రాంప్రసాద్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం 150 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి శనివారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరాటంకంగా కనీసం 2 వేల మంది అన్నార్తులకు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించడం అంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదని, ఎంతో ఓర్పు, లక్ష్యసాధనకై ఎలాంటి కష్టాన్నైనా లెక్కచేయని వైనం అవసరమన్నారు. వేల మందికి ఒక క్రమపద్ధతిలో భోజన కార్యక్రమం నిర్వహించడం పట్ల ఫౌండేషన్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫార్మాడీ విద్యార్థులు నూతన ఔషదాలను కనుగోనాలి

- ఫార్మా ఎక్సీల్ జనరల్ డైరెక్టర్ రాజా భాను

**మొయినాబాద్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఫార్మాడీ విద్యార్థులు నూతన ఔషదాలను కనుగోనాలని ఫార్మా ఎక్సీల్ జనరల్ డైరెక్టర్ రాజా భాను అన్నారు. శనివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తాలో గల భాస్కర్ ఫార్మసీ కళాశాలలో ఫార్మడీ పూర్తిచేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని కళాశాల కార్యదర్శి కృష్ణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫార్మా ఎక్సీల్ జనరల్ డైరెక్టర్ రాజా భాను పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాడీ పూర్తిచేసిన విద్యార్థులు వైద్య వృత్తిలో కీలక భూమిక పోషిస్తారని వివరించారు. రోగికి ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా వైద్యం చేయాలంటే ఫార్మాడీ వైద్యుల కృషి ఎంతో అవసరమని సూచించారు. భాస్కర ఫార్మాడీ 40 మంది వైద్యులు ఉత్తీర్ణులైయ్యారని గుర్తుచేశారు. ఈ క్యాంపస్ లో నాణ్యమైన విద్యతోపాటు మంచిది పరిశోధన ఉండడంతో ఫార్మాడీ అభ్యసించిన విద్యార్థులకు ఎంతో నైపుణ్యం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర ఫార్మాసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, డైరెక్టర్ సంజీ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శృతి, శ్రీనివాన్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై ఎస్.పి.డి.సి.ఎల్ సీఎండీకి వినతి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఎస్.పి.డి.సి.ఎల్ స్పాట్ బిల్లర్స్ ధర్నా అనంతరం సమస్యలపై సీఎండీ ముషరఫ్ అలీ ఫరూక్ ఐఏఎస్ ను శనివారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండీ ఇచ్చిన మెమో మోడల్(30 రోజులు పని కల్పించాలని) ఇవ్వాలని విజప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎండీ సానుకూలంగా స్పందించి పదిరోజుల్లో మళ్ళీ వచ్చి కలవమని చెప్పినట్లు తెలిపారు. సీఎం డీని కలిసిన టి.జి.యు. ఇ.ఇ.యు, సిఐటియు నేతలు కె.ఈశ్వర్ రావు, కె.సత్యం, సెంట్రల్ సిటీ వెంకన్న, స్పాట్ బిల్లర్స్ నవీన్, రంజిత్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ఏర్పుమళ్ళ యుపిఎస్ పాఠశాల,రెయిన్బో పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తిరొక్క పూలతో విద్యార్థులు అందంగా బతుకమ్మలను పేర్చి చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా అంటూ బతుకమ్మ ఆటలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం స్థానిక చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆయా పాఠశాలలో జరిగిన కార్యక్రమాలలో ఉపాధ్యాయులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలు,మోసాల పట్ల అవగాహన




**బొంరాస్ పేట,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీటీం ఇన్చార్జి నర్సింలు ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు విద్యార్థులకు సైబర్ నేరాలు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సింలు నిర్భయ చట్టం ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీస్, మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలను ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్ గౌడ్, కళాజాత బృందం అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి, మొగులయ్య, ఏఎంసీ చైర్మన్ వసంత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఓక్కరి బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి




**తాండూరు సెప్టెంబర్ 20(జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రత ప్రతిఓక్కరి బాద్యత అనిమున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు. స్వచ్ఛత హి ప్రోగ్రాంలో భాగంగా శనివారం సిటియు ప్రోగ్రాం నిర్వహించారు. పాత తాండూర్ రైల్వే బ్రిడ్జి కింద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించి పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ పట్టణ ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు. అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత హీ ప్రోగ్రాం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, స్థానిక జవాన్ వెంకటేష్, శాంటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గం గూడలో క్రీడా మైదానాన్ని కాపాడాలి

- జగ్గంగూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి




జగ్గం గూడ గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం మహిళలు బతుకమ్మ లు ఆడుకోవడం యువకులు ఆటలాడుకోవడం జరుగుతూ ఉంది.ఇటీవల కొందరు కబ్జాకోర్లు దానిపై స్టేటస్కో తేవడం జరిగింది . దీనిపై పలు మార్లు కలెక్టర్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్ లో గ్రామ పంచాయతీ ఇటీవల మున్సిపల్ ఆఫీస్ కావచ్చు స్టేటస్ కో తీపించి ప్రజల అవసరాలకు మరి క్రీడా ప్రాంగణాన్ని వాడుకునే విధంగా ఉంచాలని చెప్పి పలుమార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులే కబ్జాకోర్లకు అండగా ఉండి మరి శని వారం రోజు కబ్జాకోర్లు విచ్చేసి క్రీడా ప్రాంగణంలో బోర్డు పాతడం జరిగింది .కంచె చేను మేసే విధంగా ప్రభుత్వ అధికారులు ఇలా చేస్తు ఉంటే మనం ఏ విధంగా అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ స్థలాలను కాపాడుతాం హైడ్రా అనే పేరుతో వారు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉన్నా , మేడ్చల్ జిల్లాలో మాత్రం భిన్నంగా అధికారులు పనిచేస్తుండము సిగ్గు చేటన్నారు. ఇప్పటికైన దీనిపై చర్యలు తీసు కొని ప్రభుత్వ స్థలం క్రీడాప్రాంగరాన్ని కాపాడాలని కోరారు. పది రోజుల్లో బతుకమ్మ పండుగ వచ్చేస్తూ ఉంది. యువకులు క్రీడలు ఆడుకోనికి ఇబ్బంది పడుతున్నందున అందుబాటుకు తేవాలని మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి కోరారు.

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**చేవెళ్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతిక అయిన బతుకమ్మ పండుగను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య పాఠశాల, నవ చైతన్య హై స్కూల్, దేవుని ఎర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా శనివారం జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగు రంగు పువ్వులతో తీరొక్క బతుకమ్మలను పెర్చుకొని పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పురస్కారానికి బుచ్చి కృష్ణ ఎంపిక

**కొడంగల్ ,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అంగడి రాయచూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు,రచయిత బుచ్చి కృష్ణకు ప్రతిష్టాత్మకమైన గద్దర్ పురస్కారం లభించింది. ప్రజాకవి గద్దర్ జీవితాన్ని ప్రాతిపదికగా తీసుకుని, తనదైన శైలిలో రచించిన తరగని గాని కవిత్వం ద్వారా ఆయన ఈ గుర్తింపునకు అర్హులయ్యారు.గద్దర్ ఫౌండేషన్ పరిశీలించి ప్రాథమికంగా గుర్తించడమే కాకుండా పాల ధార గద్దర్ యాదిలో పాట అనే పుస్తకం అందించింది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, పలువురు ప్రముఖుల సాన్నిధ్యంలో ఆయన గద్దర్ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా బుచ్చి కృష్ణ కు సాహితీ రంగంలో మరింత గుర్తింపు రావాలని సాహిత్య ప్రేమికులు అభినందనలు తెలిపారు.



# ప్రభుత్వం వెంటనే పెన్షన్లను పెంచి అందించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ

**తలకొండపల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పెన్షన్లను పెంచి ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి,గద్దెనెక్కి 22 నెలలు కావస్తున్నా నెరవేర్చడం లేదని తలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ విమర్శించారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం మాదాయ పల్లి,మెదక్ పల్లి, తలకొండపల్లి, చుక్కాపూర్,గట్టు ఇప్పలపల్లి,జంగారెడ్డిపల్లి,గ్రామపంచాయతీల వద్ద పెన్షన్ లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వృద్ధాప్య,వికలాంగుల,వితంతువులు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులకు చెల్లించే పెన్షన్లను పెంచి వెంటనే అందించాలని,లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ దారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏ దిక్కు లేని వారికే ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందని,వారికి బాసటగా ఉండాల్సిన ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని అన్నారు.కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ నూతన పింఛన్లను మంజూరు చేయాలని కోరారు.అనంతరం పెన్షన్ దారుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ నాయకులు,సిహెచ్ పిఎస్ నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు,పింఛన్ దారులు,ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే నేడు గొప్ప స్థాయిలో రాణించగలుగుతున్నారు

- ఏఎస్సై ఆనంద్ గౌడ్

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్ఐ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవాళ్లే గొప్ప స్థాయిలో రాణించగలుగుతున్నారని నాణ్యమైన విద్య, విశాలమైన తరగతి గదులు స్వచ్ఛమైన గాలి వాతావరణంలోనే లభిస్తుందని అన్నారు.తనతోపాటు ఉన్న పోలీసు సిబ్బంది ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు వేదిక మీద ఉన్న అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నవారని పేర్కొన్నారు. జిల్లా కళాజాత బృందం, షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో 100 కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు అపరిచితుల వాహనాలు వెళ్లడం అపరిచితులు ఇచ్చే వస్తువులను తినకూడదని వివరించారు. కళాజాత బృందం సభ్యులు వివిధ అంశాల పట్ల పాటల రూపంలో విద్యార్థులకు వివరించారు. మహిళలపై జరుగుతున్న దాడులను వాటిని అరికట్టడానికి విద్యార్థులు ఏ విధంగా వ్యవహరించాలి అనే అంశాలపై షీ టీం బృందం వివరించారు. కళాజాత బృందం ప్రదర్శన విద్యార్థులను మంత్రముగ్ధుల్ని చేసింది.




**ఘనంగా బతుకమ్మ సంబరాలు:** ఉదయం పాఠశాలలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తల్లిదండ్రులు విద్యార్థులు కలిసి బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటరెడ్డి, షీ టీం ఇన్చార్జి నరసింహులు, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములగౌడ్, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి, మొగులయ్య, వసంత, ఉపాధ్యాయులు కిషన్, సర్దార్ ప్రశాంత్, జ్యోతి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

**ఘట్కేసర్, సెప్టెంబర్, 20 (జనంసాక్షి):** బీజేపీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు సేవా పక్షం లో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సి పాలిటీ బీజేపీ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ ఎన్ఎస్ కాలనీ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ లికార్యక్రమంలో జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్, రాష్ట్రా స్వచ్ఛ భారత్ కన్వీనర్ సుజాత నాయుడు, మాజీ కాన్సిలర్ గొంగళ్ళ మహేష్, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ గొంగళ్ళ రాజరమేష్, డిటీ నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరి, ప్రధాన కార్యదర్శి కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శి గంజి వంశీ కుమార్ నాయకులు ఉత్సాహంగా స్వచ్ఛ భారత్ లో పాల్గొన్నారు.



## ఇద్దరు గంజాయి విక్రేతల రిమాండ్

**శామీర్పేట (జనంసాక్షి):** గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. శామీర్పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపిన ప్రకారం..ఈ సంఘటన వివరాలీలా ఉన్నాయి. ఈ నెల 19న శుక్రవారం రాత్రి దాదాపు 8 గంటల సమయంలో శామీర్పేట మండలం మజీద్ పూర్ గ్రామ సమీపంలోని ఎస్ఆర్ పెట్రోల్ పంపు ముందు ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు శామీర్పేట పోలీసులకు విశ్వాసనీయ సమాచారమందింది. దీంతో పోలీసులు ఆ చోటుకు వెళ్ళి పకడ్బందీగా విచారణ జరుపగా మేడ్చల్ ప్రాంతానికి చెందిన మర్రి సంజీవ, సయ్యద్ షా ఖాద్రి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారు. ఈ నిందితుల 200 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకుని శుక్రవారం అరెస్ట్ చేశారు. అనంతరం శనివారం ఆ ఇద్దరు నిం దుతులను కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసును శామీర్పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ దర్యాప్తు చేస్తున్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను నవీన ఆదర్శ పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పువ్వులతో తయారుచేసిన బతుకమ్మలతో ఉత్సాహంగా ఆటా పాటలతో ఆడిపాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పాఠశాల స్థాయిలో పరిచయం చేయడం మా ప్రధాన లక్ష్యం.ఈ తరహా సంబరాలు పిల్లల్లో గౌరవాన్ని, సమాజంతో అనుసంధానాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కాన్సెప్ట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ
- ఉత్సాహంగా ఆడిపాడిన విద్యార్థులు, మహిళలు
- కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు
- మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్



**తాండూరు సెప్టెంబర్ 20(జనంసాక్షి):** కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలతో పాటు ముందస్తు దసరా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసి ప్రతిష్ఠించిన దుర్గామాతకు పూజలు నిర్వహించి.. బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు ఉత్సహంగా ఆడిపాడారు. బతుకమ్మ పాటలకు లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సహంగా సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు ముందస్తు దసరా సంబరాలను కూడా అట్టహాసంగా నిర్వహించారు. దుర్గామాతను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అమ్మవారి మహిమలను చాటుతూ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధుల్ని చేశాయి. అదేవిధంగా దసరా ఉత్సవాలో రావణ సంహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాణా సంచాలు పేలుస్తూ వేడుకలను సందడిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు అదేవిధంగా విజయదశమి విజయానికి ప్రతీగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సతీష్, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూ బాధితులకు అండగా ఉంటాం

- మార్కెట్ రేటును 10 రేట్లు పెంచి నష్టపరిహారాన్ని చెల్లించాలి
- బాధితులకు భూమికి బదులు మరోచోట భూమిని కేటాయించాలి
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోతున్న చిన్న సన్నకారు రైతులకు తగిన న్యాయం జరిగేంత వరకు అండగా ఉండి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.తలకొండపల్లి మండలం పరిధిలోని జంగారెడ్డిపల్లి,ఖానాపూర్,రాంపూర్ చంద్రదన,జూలపల్లి గ్రామాల మీదుగా త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం అలైన్మెంట్ ప్రకటించడంతో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.శనివారం జంగారెడ్డిపల్లి గ్రామంలో బారాసా నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులతో కలిసి భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని,రైతులకు తగిన న్యాయం జరిగేంత వరకు రైతుల పక్షాన తాను కూడా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి చిన్న,సన్న కారు రైతుల పొట్ట కొట్టడమే కాక,పచ్చని పంట పొలాల మీదుగా రోడ్డు నిర్మించడం సరైన నిర్ణయం కాదని వాపోయారు.గత ప్రభుత్వం ఇచ్చిన అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మిస్తే రైతులకు ఎక్కువ నష్టం జరగదని తెలిపారు.పెద్దల భూములను కాపాడటానికి అలైన్మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు.ప్రకటించిన అలైన్మెంట్ ప్రకారమే రోడ్డును నిర్మిస్తే భూమికి ఇప్పుడు ఉన్న మార్కెట్ రేటును 10 రేట్లు పెంచి బాధిత రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదా భూమికి భూమి మరోచోటనైన ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు.లేనిచో బాధిత రైతులతో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,తలకొండపల్లి సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్,మాజీ సర్పంచులు లలిత జోతయ్య,లక్ష్మణ్ నాయక్,తాలూకా గౌడ సంఘం కన్వీనర్ అశోక్ గౌడ్,జంగారెడ్డిపల్లి,జూలపల్లి,రాంపూర్,గ్రామాల రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 12 కిలోల

## హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత

**దీని విలువ సుమారు 12 కోట్లు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్19 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని ఆర్జీఐ వద్ద 12 కిలోల హైడ్రోపోనిక్ కలుపును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీ య విమానాశ్రయంలో దుబాయ్ నుం డి వచ్చిన ఓ మహిళ వద్ద ఆకుపచ్చని, ముద్దగా ఉన్న పదార్థం లభ్యమైంది. అధికారులు నిర్వహించిన పరీక్షలో, ఆ పదార్థం గంజాయిగా పోలీసులు నిర్ధారించారు. మొత్తం 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణీకురాలిని విచారించగా ఆమెకు చెందిన మరో బ్యాక్ తప్పిపోయిందని ఆ బ్యాగేజీ 20.09. 2025న హైదరాబాద్ చేరుకుంది. దానిని పరిశీలించగా, మరో 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి లభ్యమైంది. దీని మొత్తం విలువ సుమారు 12 కోట్ల విలువైన 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఎన్డిపిఎస్ చట్టం, 1985 నిబంధనల ప్రకారం మహిళను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.

# కన్న తల్లిని చంపిన కసాయి కొడుకు

**చేవెళ్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తాగుడుకు బానిసైన కన్న కొడుకు తల్లిని చంపిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రేఘడి ఘనాపూర్ లో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండల పరిధిలోని రేఘడి ఘనాపూర్ గ్రామానికి చెందిన గొంగుపల్లి జంగయ్య (43) తాగుడుకు బానిసై కన్న తల్లి గోంగుపల్లి నర్సమ్మ (70) తలపై కొడవలితో కొట్టి చంపాడు. స్థానికుల తెలిపిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.



# ఏఐ అభివృద్ధికి 'భారత్‌జెన్'కు రూ.988.6 కోట్ల నిధులు

- ఇండియా ఏఐ మిషన్ కింద కేంద్రం కేటాయింపు




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** భారత దేశపు మొట్ట మొదటి ప్రభుత్వ మద్దతుగల మల్టీ మోడల్ సావరిన్ ఏఐ చొరవ అయిన భారత్‌జెన్ కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ(ఎంఈఐటివై) ఇండియా ఏఐ మిషన్ కింద రూ.988.6 కోట్లు కేటాయించిందని భారత్‌జె న్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రిషి బాల్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు.ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కేటాయింపును ప్రకటించారని చెప్పారు. భారతదేశ సార్వభౌమ ఏఐ పర్యావరణ వ్యవస్థలో భారత్‌జెన్‌ను ముందంజలో ఉంచుతూ, రూ.1,500 కోట్ల ఇండియా ఏఐ మిషన్ 2025 లో ఈ కేటాయింపు అత్యంత పెద్ద వాటా కావడం గమనార్హం అన్నారు. ఈ నిధులు అధునాతన ఏఐ నమూనాలను నిర్మించడంలో సహాయ పడతాయ న్నారు.వీటిలో ట్రిలియన్ పారామీటర్ లార్జ్ లాం గ్వేజ్, మల్టీమోడల్ నమూనాలతో పాటు, పాలన, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, ఆర్థికం, విద్యతో సహా వివిధ రంగాల అనువర్తనాల కోసం చిన్న నమూనాలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మానికి ఐఐటి బాంబే, ఐఐటి మద్రాస్, ట్రిపుల్ ఐటి హైదరాబాద్, ఐఐటి కాన్పూర్, ఐఐటి హైద రాబాద్, ఐఐఎం ఇండోర్ ప్రముఖ సంస్థల కన్సార్టియం మద్దతు ఇస్తుందన్నారు.

# తెలంగాణ గౌరమ్మ బతుకమ్మ

- మండల పీఆర్టీయూ అధ్యక్షుడు బందయ్య పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఆడపడుచులకు తెలంగాణ బతుకమ్మ గౌరమ్మ దేవత అని మండల పీఆర్టీయూ అధ్యక్షుడు బందయ్య అన్నారు. నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు బతుకమ్మ బతుకమ్మ ఉయాలో బంగారు బతుకమ్మ ఉయాలో అంటూ ఆటపాటలతో సంబరం చేసుకున్నారు. దీంతో పాఠశాల ల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ బతుకమ్మ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆమ్లాపూర్ రేణుక, చందానగర్ శ్రీనివాస్ రావు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ తండ్రి పార్థివాదేహన్ని సందర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ జహంగీర్ తండ్రి ఎండీ ఖాసీం స్వర్గస్తులయిన విషయం తెలుసుకొని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి ఖాసీం పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి,బిఎన్ఆర్, యూసుఫ్, వెంకట్ రెడ్డి,మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# శక్రు నాయక్,కు జాతీయ ఉత్తమ పట్టు రైతు అవార్డు

- రాష్ట్రం నుంచి ఒకే ఒక రైతు ఎంపిక
- మల్బరీ సాగు,పట్టుపురుగుల పెంపకంలో నూతన టెక్నాలజీ వినియోగం

**తలకొండపల్లి సెప్టెంబర్ 20(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం కోరింతకుంట తండా,కు చెందిన రైతు మూడవత్ శక్రు నాయక్‌కు మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకంలో జాతీయ ఉత్తమ పట్టు రైతు అవార్డును పొందారు. సెంట్రల్ సిల్క్ బోర్డ్ 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం జీకేవికె క్యాంపస్,లో ఉత్తమ సెరికల్చర్ ఫేర్స్ అవార్డులను ప్రధానోత్సవ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం చిలుక బల్లాపూర్ ఎంపీ.డాక్టర్ సుధాకర్,ఆంధ్ర ప్రదేశ్ లోని అనంతపూర్ ఎంపీ.లక్ష్మీనారాయణ,న్యూఢిల్లీ జాయింట్ సెక్రటరీ పద్మిని సింగ్ల, కేంద్ర సిల్క్ బోర్డ్ సభ్య కార్యదర్శి పి.శివకుమార్,జాయింట్ సెక్రటరీ(టెక్నికల్)డాక్టర్ నరేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై ఉత్తమ రైతులను శాలువాతో సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నూతన టెక్నాలజీని వినియోగించి లాభదాయక పంటలను పండించిన 20 మంది నిష్ణాతులైన రైతులను ఎంపిక చేసి అవార్డులు అందించడం స్ఫూర్తి దాయకమన్నారు. ప్రతి వ్యక్తి తనకు నచ్చిన పనిని ఇష్టంగా ఎంపిక చేసుకొని దానిలో ప్రావీణ్యం సంపాదిస్తే పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ రైతు అవార్డు పొందిన గిరిజన రైతు శక్రు నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ లత,డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్,రాఘవేందర్,వివిధ రాష్ట్రాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు

## శర్మిష్టా షెనాయ్ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకం ఆవిష్కరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** ప్రముఖ ట్రూ క్రైమ్ రచయిత, విక్రమ్ రాణా మిస్టరీ సిరీస్ రచయిత శర్మిష్టా షెనాయ్ తాజా పుస్తకం 'క్యాండిల్ ఇన్ ది విండ్స్' పుస్తకాన్ని మాధాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డిజి, డైరెక్టర్ శిఖా గోయెల్ ఆవిష్కరించారు. మహిళలపై జరిగిన నేరాలను పోలీసు కేస్ ఫైల్స్ ఆధారంగా సమగ్రంగా వివరించారు. ఈ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకంలో ఐదు నిజ జీవిత కథలు కలవు. ఈ పుస్తకంలో మహిళలపై జరిగిన నేరాలు, మానసిక, సమాజం, వ్యవస్థల వైఫల్యాలు స్పష్టంగా ప్రతిబింబించబడ్డాయి. ఇందులోని ఐదు హృదయాన్ని కదిలించే కథలు ఉన్నాయి. అవి.. ది కిడ్నాపింగ్ ఆఫ్ బేబీ ఇషిత – మాతృ హృదయం ఎలా నేరానికి దారి తీసిందో వివరిస్తుంది. ఇన్నోసెన్స్ రాబ్డ్ – బాలలపై లైంగిక దాడి, కుటుంబం చేసిన న్యాయ పోరాటం ఉంది. అన్‌రిక్వైటెడ్ లవ్ – అబద్ధపు ప్రేమ, కోర్టు గదిలో నడిచే థ్రిల్లర్ ఇది. ఇన్ ది నేమ్ ఆఫ్ ది చిల్డ్రన్ – రక్షించాల్సిన సంస్థలే నిరాధార బాలికలను ఎలా మోసం చేశాయో చూపిస్తుంది. ఐ విల్ నెవర్ లెట్ యు గో – ఒక టీనేజర్ హత్య, ఆమె తల్లి న్యాయం కోసం చేసిన పోరాటం ఉన్నాయి. ఈ కథలు కేవలం నేరాలనే కాక, వాటి చుట్టూ ఉన్న వ్యవస్థాగత లోపాలు, చట్ట రక్షక యంత్రాంగం, సమాజ పాత్రను కూడా తెలియజేస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మించు కోవాలి

### తుంకుంట మున్సిపల్ కమీషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** తూంకుంట పురపాలక సంఘ పరిధి లోని శామీర్ పేటలో మున్సిపల్ కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి అధ్యక్షతన ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు వెంట నే పని ప్రారంభించాలని, అర్హులైన లబ్ధిదారులకు నూత నంగా పట్టాలు మంజూరు చేయడం జరుగు తుందని తెలియజే శారు. ఈ సందర్భంగా ఇంది రమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులు పాండురంగకు సన్మానం



**దోమ సెప్టెంబర్ 20 జనం సాక్షి :**

వికారాబాద్ జిల్లా దోమ పరిధిలోని మోత్కూర్ గ్రామం లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొత్తపేట రాఘవేందర్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి టి ఎల్ ఎం మేళలో దోమ మండలం నుంచి రెండు సబ్జెక్టులలో తెలుగు ఎంపీపీ ఎస్ మోత్కూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన పాండు రంగాచారి ఈ వీ ఎస్ లో సబ్జెక్టులో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక అయినందున మోత్కూర్ గ్రామస్తులు సన్మానించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామస్తులు, యువకులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినిలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతీ, యువకులలో అధికంగా జుట్టు, చర్మ సమస్యలు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

### కొంపల్లిలో అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ వార్షికోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** యువతీ, యువకులు అధికంగా జుట్టు, చర్మ సమస్యలతో బాధపడుతున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ తెలిపారు. జుట్టు పెరుగుదల, చర్మ పునరుజ్జీవనంలో అగ్రగామిగా ఉన్న అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ తన కొంపల్లి బ్రాంచ్ ఒకటో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మొదటి వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ క్లినిక్ కు శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 104 బ్రాంచులు ప్రజల మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇప్పుడు అందరూ జుట్టు, చర్మ సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంతోనే ఈ క్లినిక్ ప్రజల ముందుకు వచ్చిందన్నారు. ఈ అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ సేవలను ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలలో ఈ క్లినిక్ సేవలు కలవన్నారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జే మాట్లాడుతూ ఈ క్లినిక్ మొదటి వార్షికోత్సవం అనేది కేవలం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఆనందం మాత్రమే కాదని, మా తలుపు తట్టిన ప్రతి కస్టమర్ చిరునవ్వులు, విశ్వాసం, ఆత్మవిశ్వాసాన్ని జరుపుకునే వేడుక కూడా అన్నారు. మా కస్టమర్లు, ఫ్రాంచైజీ భాగస్వాములు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఘట్కేసర్, సెప్టెంబర్, 20 (జనం సాక్షి):**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణలోని 584 మండలాల బస్సు యాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యం లో మొదలైన బస్సు యాత్ర శనివారం ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రవేశించిన సందర్భంగా మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ టీజేఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.చిమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్




గౌడ్, జేఏసీ సభ్యులు బచ్చు ప్రమోద్ గుప్తా, బచ్చు నగేష్ కుమార్ గుప్తా, అల్లు కమలాకర్, ఎండి సిరాజ్, ఉద్యమకారులు రొద్ద యాదగిరి టి యు ఎఫ్ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో స్వచ్ఛత కార్యక్రమం

**ఘట్కేసర్, సెప్టెంబర్, 20 (జనం సాక్షి):**

భారతీయ జనతా పార్టీ సేవా పర్వ్ లో భాగంగా శు క్రవారం మేడ్చల్ నియోజకవర్గంలో పాల్గొన్నా : వైయస్ ఆర్, మేడ్చల్ జిల్లా ఫీర్జడిగూడా మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చెరువులో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో శ్మశాన వాటికలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,మున్సిపల్త సిబ్బంది ధితరులు పాల్గొన్నారు.



## గాంధీనగర్, ఐలా, అభివృద్ధికి..ఎల్లప్పుడూ కృషి చేస్తా

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్

**కొంపల్లి సుచిత్ర ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ నూతన ఏర్పాటైన ఐలా కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నూతన ఐలా కార్యవర్గం సభ్యులుఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు నా అభినందనలు తెలిపారు. పారిశ్రామిక వాడలోని మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భధృద్దీన్ పాల్గొన్నారు

# సైబరాబాద్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాల ధ్వంసం

## విలువ 25.3 కోట్లు





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన భారీ మాదకద్రవ్యాల నిల్వలను శనివారం పూర్తిగా ధ్వంసం చేశారు. సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి ఎ. ముత్యం రెడ్డి నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా ఈదులపల్లి పరిధి జీజే మల్టీక్లేవ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు అత్యంత జాగ్రత్తలు నడుమ ఈ భారీ మాదకద్రవ్యాలను కొలిమిలో కాల్చి బూడిద చేశారు. మొత్తం 316 మాదకద్రవ్యాల కేసులలో 19 రకాల వివిధ రకాల మత్తు పదార్థాలతోకూడిన 1858 కిలో గ్రాముల మాదకద్రవ్యాలను కాల్చి బూడిద చేయడం జరిగింది. కాగా దీని విలువ 25 కోట్ల 30 లక్షల 18 వేల 535 రూపాయల విలువ



ఉంటుందని డిసిపి ముత్యం రెడ్డి మీడియాకు తెలియజేశారు. 4 కోట్ల 45 లక్షల 93 వేల రూపాయల విలువచేసే దాదాపు 1800 కిలో గ్రాముల గాంజా, 2 కోట్ల 60 లక్షల విలువచేసే 2.16 కిలో గ్రాముల హెరాయిన్, దాదాపు రెండు కోట్ల విలువ చేసే 6.5 కిలోగ్రాముల మెఫడ్రోన్, 2.37 కోట్ల విలువచేసే దాదాపు నాలుగు కిలోల ఓపియం, 10.8 కోట్ల విలువచేసే 36 గ్రాముల కేటమైన్ తోపాటు 82 లక్షల రూపాయల విలువచేసే 685 మిల్లీ లీటర్స్ లిక్విడ్ మెటా ఫిటామిన్ ఉన్నట్లు డిసిపి వివరించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై సైబరాబాద్ కమిషనరేట్ ఉక్కు పాదం మోపుతుందని, క్షణిక సుఖం కోసం మత్తు పదార్థాలకు బానిస కావద్దని డిసిపి ముత్యంరెడ్డి హితవు పలికారు.

# జర్నలిస్టుల పట్ల సర్కార్ శీతకన్ను

### హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం

### బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ రమేష్ ఆరోపణలు



**సిద్దిపేట బ్యూరో( జనంసాక్షి) :** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను సైతం ప్రభుత్వం మోసం చేస్తోందని, ఆఖరికి వారి సంక్షేమం మీద శీతకన్ను వేసిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సాయిరాం సోమిరెడ్డి లువిమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏసీఎస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సాయన్న గారి సుందర్, మోహిజ్ తోకలిసిమాట్లాడారు. బాధ్యత ఉన్న మీడియా పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుంది. కేసీఆర్ హయాంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం వంద కోట్లతో ప్రత్యేక నిధి2ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి అక్రిడేషన్ కార్డులను పంపిణీ చేశారన్నారు. పెద్ద ఎత్తున స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లను ఇచ్చారని, కరోనా సమయంలో వారిని ఆదుకున్నారనికరోనా తో చనిపోయిన జర్నలిస్టుటుంబాలకుఅండగాఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు ఏండ్లు అయినప్పటికీ జర్నలిస్ట్ ల సంక్షేమం ఊసేలేదన్నారు. అక్రిడేషన్ కార్డులను పంపిణీ ఇప్పటి వరకు చేయలేదనికేసీఆర్ ఇచ్చిన వాటిని అలాగే నడిపిస్తున్నారనిభవిష్యత్తు లో కోత పెట్టె ఆలోచన లో సర్కార్ ఉందన్నారు. జర్నలిస్టుల బస్ పాస్ నిర్వీరామంగా మారుతుంది. స్టేట్ పాస్ చార్జీలు నిబంధనల మేరకు అమలు కావడం లేదని అధికంగా వసూలు చేస్తున్నారనిఅడిగితే సాంకేతికంగా సమస్యలు అని సాకులు చెపుతున్నారనిదీనికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జవాబు చెప్పాలన్నారు. జర్నలిస్టుల కు ఇండ్లు లేవు. పండుగ పేరిట అదనపు బస్ ఛార్జి వసూలుమహిళలకు సరిపడా బస్సులు లేవు. ఉన్న వాటిని తొలగించి ప్రత్యేక బస్సులు పేరిట అదనపువడ్డిభారంవేస్తున్నారన్నారు. మహిళలకు 2500 సాయం లేదు. బతుకమ్మ చీరలు లేవుతులం బంగారం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. జర్నలిస్టుల కు ఇచ్చిన హామీలను అమలు చేసిప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.

# పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

### నెలల తరబడి వేతనాల బకాయిలు తీవ్ర ఇబ్బందులు

### ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



**నంగునూరు,సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** రహదారులపైన వీధుల్లో ఇంటింటా చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించే పారిశుధ్య కార్మికులు అర్ధాకలితో అలమటిస్తూ, వేతన బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా రకరాల పనులు చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు. అంతేకాకుండా ఉద్యోగ భద్రత లేకపోవడం, ఇచ్చే అరకొర వేతనాలు ఎప్పుడొస్తాయో తెలియక ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు,వేతన బకాయిలపై నంగునూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా చిట్యాల కనకయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు రెండు నెలల వరకు పెండింగ్ ఉండడంతో దసరా పండుగ పూటకు పాస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికు కుటుంబాలు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందన్నారు. కనీసం బతకమ్మ,దసరా పండుగ కైనా జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని, కార్మికులు ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు వేతనాలు రాకపోవడంతో అప్పులు ఇచ్చే వారు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం కార్మికులందరికీ జనవరి 2025 ఒకటవ తారీఖు నుండి 5వ తారీఖు వరకు గ్రీవెన్స్ సెల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో వేతనాలు వేస్తామని చెప్పినా అమలు కావడం లేదు అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీవెన్స్ సెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. నంగునూర్ గ్రామ పంచాయితీ కార్మికుడు పర్శ రాములు విదినిర్వహణాల భంగంగా ప్రమాదం జరిగిందని కార్మికుడి కి మెరుగైన చికిత్స అందించాలని ఎంపీడీఓని కొరటం జరిగింది. అలాగే పెండింగ్ వేతనాలు కోసం 22 సెప్టెంబర్ రోజున జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమానికి నంగునూర్ మండలం నుండి వెళ్తున్నామని పర్మిషన్ ఇవ్వగలరని ఎంపీడీఓ కి లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజమౌళి జిల్లా నాయకులు బల్ నర్సావ్వ, దేవవ్వ,మండల నాయకులు రవి, నర్సింలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా సౌమ్య



**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ గా సౌమ్య ఎన్నిక అయినట్లు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రాంత కార్యవర్గ సమావేశాలు మంచిర్యాల పద్మనాయక కమ్యూనిటీ హాల్ లో సెప్టెంబర్ 18,19 నిర్వహించిన సమావేశాల్లో రాష్ట్ర కార్య సమితి సభ్యురాలుగా ఉన్న సౌమ్యని పాలమూరు జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్నట్లు సౌమ్య తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సౌమ్య జిల్లా కన్వీనర్ గా ఎన్నికైనందుకు విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పాలమూరు విభాగ్ కార్యాలయంలో ఏబీవీపీ కార్యకర్తలందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ సంబరాలు



**గట్టు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** గట్టు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో, ఆనందాలతో ఆకట్టుకున్నారు. దసరా సెలవులు వస్తున్న సందర్భంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కుటుంబాలతో సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని విద్యార్థి, విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ గట్టు ప్రధానోపాధ్యాయులు వి. నల్లా రెడ్డి, ఇన్చార్జి నరసింహులు గౌడ్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పరశురాములు, నరసింహులు, సుజాత, మధుసూదన్, వెంకటేశులు మరియు తదితరులు పాల్గొన్నారు

# కావేరమ్మపేటలో వీధి కుక్క స్వైర విహారం



**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో వీధి కుక్క స్వైర విహారం చేసింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు శనివారం కావేరమ్మపేట జిపి ఫంక్షన్ హాల్ సమీపంలో పశువుల సంతలో వీధి కుక్క స్వైర విహారం చేస్తూ 10 మందికి పైగా కరిచినట్లు సమాచారం. ఒకరికి తీవ్రంగా గాయాలవడంతో జిల్లా ఆసుపత్రికి, మరొక ఇద్దరూ తీవ్ర గాయాలు అవడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినట్టు సమాచారం. ఇలా వీధి కుక్కలు కరవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.